క్లుప్తంగా

ఉపాధి హామీ కూలీల నిరసన



కొత్తూరులో నిరసన వ్యక్తం చేస్తున్న కూలీలు

వేలేరుపాడు: ఉపాధి హామీ వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కూలీలు డిమాండ్ చేశారు. వేలేరుపాడు మండలం కొత్తూరు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో కూలీలు శుక్రవారం రోడ్డుపై బైఠాయించారు. సీపీఎం నాయకులు ధర్మాల రమేష్, మడివి దుర్గారావు మాట్లాడుతూ సుమారు 9 వారాలుగా కూలీలకు వేతనాలు అందడం లేదన్నారు. కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ, కూలీల ఖాతాల్లో డబ్బులు జమచేయలేదని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు



ధర్మాజీగూడెంలో బ్లీచింగ్ చల్లుతున్న కార్మికుడు

లింగపాలెం: ధర్మాజీగూడెంలో శుక్రవారం శానిటేషన్ పనులు నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీఓ ఎ.సుందరి పర్యవేక్షణలో గ్రామంలో డ్రెయిన్‌ల పూడిక తీత, తాగునీటి సరఫరా మెయిన్ హోల్ చాంబర్ శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లించే పనులు చేశారు. తడి, పొడి చెత్త సేకరణ, డ్రెయిన్‌లో చెత్త వేయకూడదని స్థానికులకు అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. భోగోలు గ్రామ పంచాయతీని సందర్శించి పారిశుధ్య పనులను సుందరి పరిశీలించారు.

తాగునీటి పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ



టార్చ్ లైట్లు, సేఫ్టీ షూష్ అందిస్తున్న చైర్‌పర్సన్

జంగారెడ్డిగూడెం: పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వాటర్ వర్కర్లకు టార్చ్ లైట్లు, సేఫ్టీ షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పైప్‌లైన్‌లు లీకేజీలు లేకుండా, వర్షాల నేపథ్యంలో కలుషిత నీరు సరఫరా కాకుండా సిబ్బందితో ఎప్పటికప్పుడు తనిఖీ చేయిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిటికెల అచ్యుతారామయ్య, మానవతా మూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిన చిన్న, కమిషనర్ కొమ్మినేని వెంకటరమణ, ఏఈ రాజేష్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇటుకల ట్రాక్టర్ బోల్తా, ముగ్గురికి గాయాలు



బోల్తా పడిన సిమెంట్ ఇటుకల లోడు ట్రాక్టర్

జంగారెడ్డిగూడెం: స్థానిక ఏలూరు రోడ్డులోని యాక్సిస్ బ్యాంకు సమీపంలో శుక్రవారం సిమెంట్ ఇటుకల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బొల్తా పడింది. ట్రాక్టర్, ట్రక్కుకు సంబంధించిన కుడివైపు చక్రాలు విరిగిపోయాయి. డ్రైవర్‌తో పాటు, ట్రక్కులో ఇటుకలపై కూర్చొన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. రోడ్డు గోతులు కారణంగా ఇటుకల ట్రాక్టర్ ట్రక్కు బోల్తా పడింది. బోల్తా కొట్టిన వైపు వాహనం లేదా ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఏలూరు రోడ్డు అధ్వానంగా ఉండటంతో నిత్యం ప్రజలు ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారు. గోతుల కారణంగా వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి.

గర్భగుడికి స్టీల్ తలుపుల సమర్పణ



దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మ గర్భగుడికి రూ.81,116 విలువ గల స్టీల్ తలుపులను స్థానిక బండారు లక్ష్మణరావు, రాధిక కుటుంబ సభ్యులు, పెద్దిరెడ్డి వెంకట నాయుడు, లక్ష్మి కుటుంబ సభ్యులు సమర్పించినట్టు ఆలయ శాశ్వత చైర్మన్ రాజాన సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశామన్నారు. ఇటీవల ఎస్పీ కేపీఎస్ కిషోర్ చేతుల మీదుగా అతి ఉత్కరిష్ట సేవా పతకం అందుకున్న ఏఎస్సై ఎన్వీ సంపత్‌కుమార్‌ను నూకాలమ్మ ఆలయ కమిటీ సత్కరించింది. ఆయనకు అమ్మవారి శేష వస్త్రం, చిత్ర పటాన్ని ఇచ్చి వేద ఆశీర్వాదం అందజేసింది.

ఖరీఫ్ సాగుకు మెట్ట రైతులు సన్నద్ధం

- 18,384 హెక్టార్లలో వరి సాగు లక్ష్యం
- చింతలపూడి నియోజకవర్గంలో పనులు ప్రారంభం



చింతలపూడి ప్రాంతంలో దమ్ము చేలో ఎత్తుపల్లాలను సరిచేస్తున్న రైతు



మెట్ట ప్రాంతంలో నాట్లు వేసేందుకు సిద్ధమైన వరి నారు

చింతలపూడి : మెట్ట ప్రాంతంలో వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో చిన్న, సన్నకారు రైతులు పెట్టు బడుల కోసం ఎదురు చూస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణం చల్లబడి అల్ప పీడన ప్రభావంతో చెదురు, మదురుగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే దమ్ము చేసి సిద్ధం చేసుకున్న చేలలో వరి నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాల్లో వరి పంట సాగుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ బోర్ల క్రింద కొన్ని చోట్ల నారుమడులు పోసుకున్నారు. మరికొన్ని చోట్ల నారుమడులు పోయడానికి రైతులు విత్తనాలను, చేలను సిద్ధం చేసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో 18,384 హెక్టారుల్లో వరి సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో మండలాల వారీగా చింతలపూడిలో అత్యధికంగా 7,603 హెక్టార్లు, లింగపాలెంలో 3,072 హెక్టార్లు, కామవరపుకోటలో 2,457 హెక్టార్లు, జంగారెడ్డిగూడెంలో 5,252 హెక్టార్లలో వరి పంటను సాగు చేస్తారు. గత మే నెలలోనే వ్యవసాయశాఖ రైతులకు సబ్సిడీపై 3,152 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలు సరఫరా చేసింది. మండలాల వారీగా చూస్తే చింతలపూడిలో 1,475 క్వింటాళ్లు, కామవరపుకోటలో 525 క్వింటాళ్లు, లింగపాలెంలో 332 క్వింటాళ్లు, జంగారెడ్డిగూడెంలో 820 క్వింటాళ్లు పచ్చిరొట్ట విత్తనాలు అందజేసింది.

విత్తనాల కొరత లేదు



సబ్ డివిజన్ పరిధిలో విత్తనాల కొరత లేదు. రైతులు భూసార పరీక్షల ఫలితాలను అనుసరించి సూక్ష్మ పోషక లోపాలను అధిగమిస్తూ ఎరువుల యాజమాన్యం చేపట్టాలి. వ్యవసాయశాఖ ద్వారా రైతుల కోసం వరి విత్తనాలను సిద్ధంగా ఉంచాం. అంతేకాక జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలు రాయితీపై రైతులకు అందించాం. రైతులకు కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నాం.

– వై.సుబ్బారావు, ఏడీఏ, వ్యవసాయ శాఖ సబ్ డివిజన్

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

బుట్టాయగూడెం: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గంలో ఉన్న మండలాలకు కమిటీలను నియమించారు. ఈ మేరకు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పార్టీ బుట్టాయగూడెం వైస్ ప్రెసిడెంట్లుగా చింతలపూడి వెంకటనారాయణ, ఉయికే బొజ్జి, జనరల్ సెక్రటరీలుగా కారం వాసు, నాయక్ మోహన్, నాబోతు వెంకట్రావు, మర్రి దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. సెక్రటరీలుగా ఉండవల్లి సురేష్, రమణ నాగేశ్వరరావు, కోర్సా బాలకృష్ణ, దండాబత్తుల శ్రీను, జోడెం దుర్గాప్రసాద్‌లు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా ధర్మాల బాబూరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, కాలింగి వెంకటేశ్వరరావు, నక్కా శివాజీ, కణితి నాగేశ్వరరావు, కొవ్వాసి రాంబాబు, పులిబోయిన సోమరాజు, బన్నే వెంకటేశ్వరరావు, మడకం బుచ్చిరాజు, బోడిక నాగేశ్వరరావు, కొక్కిరాల భీమరాజు, తెల్లం భీమరాజు, కొదం ఆనంద్, గొడ్డాటి శివ, కొర్స వెంకటస్వామి, రవ్వా నాగు, మొడియం మంగారావు, మొడియం లక్ష్మణరావు, పూనెం కృష్ణ నియమితులయ్యారు.

● **జీలుగుమిల్లి : వైస్ ప్రెసిడెంట్లు :** సైమల సుబ్బారెడ్డి, కక్కిరాల చక్రి. **జనరల్ సెక్రటరీలు :** గంగుల రమేష్, వనమా రామకృష్ణ, బోడిక భోగేశ్వరరావు, గంధం వెంకటేశ్వరరావు. **సెక్రటరీలు :** జంగా గణపతిరావు, భీముల వెంకటేష్, అల్లి లక్ష్మణరావు, మాడిచర్ల కనకాబ్బులు, తమ్మా మురళీధర్ రెడ్డి. **ఎగ్జిక్యూటివ్ మెంబర్లు :** మామిళ్ల కనకరాజు, వంకా రామకృష్ణ, కొప్పుల ప్రసాద్, ఆకుల రవి, గుడెల్లి చంద్రరావు, పేరాబత్తుల వినయ్‌కుమార్, పైడిమర్ల జగన్‌మోహన్‌రెడ్డి, కనుమూరి విజయ్‌కుమార్ రాజ్, గోపిన రాము, గొరపర్తి రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, కూచిపూడి సత్యనారాయణ, దాకారపు నాగేశ్వరరావు, కొప్పుల నాగేంద్రరావు, బానోతు వాసు, గంటసాల గాంధీ, మడివి చిన్నరాముడు, శీలం చిన్నవెంకయ్య, అయినవల్లి సురేష్ నియమితులయ్యారు.

● **కొయ్యలగూడెం:** వైఎస్సార్ సీపీ మండల **ఉపాధ్యక్షులు :** బిరుదుగడ్డ ప్రేమ్‌కుమార్, పాముల నాగమునిస్వామి. **ప్రధాన కార్యదర్శులు :** ఎం అన్నవరం, తేలే శ్రీను, జుంగా బాబ్జి, చిడిపి రవి. **కార్యదర్శులు :** మట్టా సత్యనారాయణ (సరిపల్లి), మధ్యాహ్నపు ఏసు, తొర్రపాటి వాసు, నిక్కర్ నాగేశ్వరరావు, ముప్పిడి వెంకట్రావు. **ఎగ్జిక్యూటివ్ సభ్యులు :** బరకాల బాబూరావు, చవల సూర్యచంద్రం, నారా రామకృష్ణ, ఉమ్మడి రాంబాబు, మిరియాల వెంకటేశ్వరరావు, వరదారెడ్డి, మల్లాబత్తుల వెంకటేశ్వరరావు, కంచర్ల అన్నవరం, నల్లూరి రాజు, సూదికొండల శివాజీ, కడకట్ల గడ్డియ్య, యడ్లపల్లి దుర్గారావు, బాలం వెంకటరామారావు, అల్లూరి సుబ్బరాజు, కారం భీమరాజు, అల్లె శ్రీను, ఆకుల బాలకృష్ణ, వెంకటరాజు, వాసం వెంకటేశ్వరరావులు నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం బాలరాజు ప్రకటించారు.

● **పోలవరం రూరల్:** వైఎస్సార్ సీపీ పోలవరం మండల **ఉపాధ్యక్షులు:** మహంతి వెంకటేశ్వరరావు, బల్దిరెడ్డి అప్పారావు. **ప్రధాన కార్యదర్శులు :** బానోతు శివ, ధూళి బాపిరాజు, కొవ్వాసి శ్రీరాములు, దెగపాటి హరిరామకృష్ణ. **కార్యదర్శులు :** బుచిరోతు చిట్టిబాబు, కరిబండి శ్రీను, ఈర్నాల జాన్ కృష్ణ, తెలగంశెట్టి సూర్యచంద్రం, సున్నం ప్రకాద్. **ఎగ్జిక్యూటివ్ సభ్యులు :** గవర వెంకట్రామయ్య, పొట్ల సుబ్బారావు, వీరపురాజు ధర్మరాజు, సున్నం కన్నపురాజు, కవల గంగాధర్, మొడియం పోశిరావు, పోలోజు గంగాధర్, ఉందుర్తి నాగు, కొప్పాక నాగు, ఎం.ముక్కయ్య, మూలం గంగరాజు, కెచ్చెల చిన్నారెడ్డి, పట్నాల ముక్కారెడ్డి, సబ్బవరపు భాస్కరారావు, కురసం మోహన గాంధీ, కురంశెట్టి నాగు, కోరమాటి పవన్‌కుమార్, పిళ్లంగోళ్ల వెంకటేశ్వరరావు, తెల్లం వీరభద్రంలు నియమితులయ్యారు.

● **టి.నరసాపురం:** వైఎస్సార్ సీపీ మండల **ఉపాధ్యక్షులు :** దాకారపు సూరిబాబు, మందలపు శ్రీరామచంద్రమూర్తి. **ప్రధాన కార్యదర్శులు :** జోనుబోయిన శ్రీనివాస్, నల్లమల్లె శ్రీను, పామర్తి ఏసు, జావ విజయరాజు. **కార్యదర్శులు :** పల్ల రమేష్, దాసరి కాశీ వరప్రసాద్, చందనాల రాజేంద్ర ప్రసాద్, రాజపోయిన రమేష్. **ఎగ్జిక్యూటివ్ సభ్యులు :** రుద్రం అనిల్, వేముల రాంబాబు, గురజాల వీరాంజనేయులు, పోశారపు నందియ్య, గట్టు రవి, నరదల నాగేశ్వరరావు, తడికమళ్ల రత్నం, బర్రె దేవయ్య, ఘంటా నాగేశ్వరరావు, కాసగాని సురేష్, గుండె వెంకటేశ్వరరావు, తోట శ్రీను, వీరంకి నాగరాజు, కలపర్తి రాజశేఖర్, కులుకులూరి రాంబాబు, పూసం సూర్యచంద్రరావు, కురసం రాము, బత్తుల కృష్ణబాబు, మెతుకుమిల్లి అన్నవరం, పులగర సూర్యచంద్రరావు, కేతి సత్యనారాయణలు నియమితులయ్యారు.

చెత్త సేకరణపై అవగాహన



చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కామవరపుకోట : తడి, పొడి చెత్త సేకరణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ ఎం సరళ కుమారి అన్నారు. కామవరపుకోట మండలం కేఎస్ రామవరం గ్రామంలో డీపీఆర్‌సీ రంగ నాయకమ్మతో కలిసి ఆమె గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద కంపోస్ట్ ఎరువును పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

'తల్లికి వందనం' వర్తింపజేయాలి

టి.నరసాపురం: తల్లికి వందనం పథకం అంగన్‌వాడీలకు కూడా వర్తింపజేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎ.ఫ్రాన్సిస్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కార్యకర్తల పిల్లలకూ అమ్మఒడి అందిందని గుర్తుచేశారు. తిరుమలదేవిపేట సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గత ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ఈ ప్రభుత్వంలో వర్తించదని చెప్పడం సరికాదని పేర్కొన్నారు. ఎంపీడీఓ నగరాజకుమారి, మండల స్థాయి అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని ఫ్రాన్సిస్ కోరారు.

నేటి నుంచి విద్యుత్ సరఫరాకు అంతరాయం

టి.నరసాపురం: రాజుపోతేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని కేతవరం ఫీడర్‌లో కండక్టర్ మార్పు, లైన్‌లకు అదనపు స్తంభాల ఏర్పాటు నిమిత్తం ఈ నెల 28 నుంచి జూలై 3వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత సరఫరాలో అంతరాయాలు ఏర్పడతాయని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు.

ధర్మాజీగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో..

లింగపాలెం: ధర్మాజీగూడెం సబ్‌స్టేషన్ టవర్ లైన్ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ కేఎం అంబేద్కర్ తెలిపారు. ధర్మాజీగూడెం, కాటమరెడ్డిపల్లి, కలరాయనగూడెం, అయ్యప్పరాజుగూడెం గ్రామల ప్రజలు సహకరించాలని కోరారు.

ఆధ్యాత్మికం

అన్నప్రసాద వితరణ



అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అన్నప్రసాద వితరణ చేశారు. పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పత్తి శేఖర్, విమల దంపతులు సుమారు వెయ్యిమందికి అన్న ప్రసాద వితరణ చేసినట్టు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు దూబగుంట్ల బాపిరాజు తెలిపారు. ఆర్యవైశ్య సంఘ పెద్దల సమక్షంలో దాతలను దుశ్శాలువాలతో సత్కరించారు.

శ్రీనివాసునికి కాటా సమర్పణ



శ్రీనివాసునికి కాటా సమర్పిస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సమర్పించే తులాభారంనకు వీలుగా ఉండే సుమారు రూ.20 వేలు విలువైన (కాటా) తక్కెడను రాజమండ్రికి చెందిన భక్తులు కట్టా మోహన్‌రావు, మహాలక్ష్మి దంపతులు సమర్పించారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరు రవికుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం ఆశీస్సులు ప్రసాదములు అందజేసినట్టు ఈఓ కలగర శ్రీనివాస్ తెలిపారు.

జ్ఞాన సరస్వతికి పూజలు



జ్ఞాన సరస్వతి

జంగారెడ్డిగూడెం: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి ఉపాలయమైన శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి శుక్రవారం పంచామృత అభిషేకాలు అర్చకులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

6న తొలి ఏకాదశి పూజలు

జంగారెడ్డిగూడెం: స్థానిక విజయ దుర్గమ్మ ఆలయంలో జూలై 6న తొలి ఏకాదశి పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరిస్తామని పేర్కొంది. మహిళలు శోభయాత్రగా అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని తెలిపింది. 9న ఆలయంలో చండీహోమం, అన్నప్రసాద వితరణ, 10వ తేదీ పౌర్ణమి సందర్భంగా పల్లకీసేవ, 23న మాస శివ రాత్రి సందర్భంగా శివపార్వతుల ఉత్సవం నిర్వహించనున్నట్టు పేర్కొంది.

రామకోనేరు ఆక్రమణ



బయ్యన్నగూడెంలో రామ కోనేరును ఆక్రమించి కొనసాగుతున్న నిర్మాణాలు.

కొయ్యలగూడెం: బయ్యనగూడెం రామకోనేరు చెరువు ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. సుమారు 25 ఎకరాల గర్భం గల చెరువు ఆయకట్టు ద్వారా దాదాపు 30 ఎకరాల్లో సాగునీరు రబీ, ఖరీఫ్ సీజన్లలో కూడా అందుతూ ఉండేది. దాదాపు ఆరు ఎకరాలు ఆక్రమణలకు గురైందని జగనన్న రీసర్వేలో బహిర్గతమైంది. ప్రభుత్వం మారడం రాజకీయ ఒత్తిళ్ల నేపథ్యంలో ఆక్రమణల తొలగింపు నిలిచిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు జాతీయ ప్రధాన రహదారికి ఆనుకుని ఉండడంతో ఆక్రమణదారులు కన్ను పడిందన్నారు. చెరువును ఆక్రమిస్తూ భవనాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ఆక్రమణలపై అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం లేదని, భారీగా మామూళ్ళు వారికి ముట్టడంతో మిన్న కుండిపోయారని చెబుతున్నారు. ఆక్రమణదారులకు కూటమి నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

ప్రతిభ చూపిన వారికే సీటు



పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న పీఓ రాములు నాయక్

బుట్టాయగూడెం: సూపర్ 50 ఎంట్రన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు సీటు కేటాయిస్తామని ఐటీడీఏ పీఓ కె.రాములు నాయక్ తెలిపారు. ఐటీడీఏ పరిధిలో 10వ తరగతి చదువుతున్న బాల బాలికలకు సూపర్ 50 ప్రత్యేక శిక్షణకు సంబంధించి ఐటీడీఏ పీఎంఆర్‌సీ వద్ద నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ ఎంట్రన్స్‌కు సంబంధించి ప్రత్యేక క్లాసులు జూలై 1వ తేదీ నుంచి రెండు బ్యాచ్‌లుగా నిర్వహిస్తామని పీఓ తెలిపారు. మండలంలోని కామయ్యకుంట బాలికల ఆశ్రమ పాఠశాల, నూతిరామన్నపాలెం బాలుర సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఈ క్లాసులు నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో స్టేట్ అకడమిక్ మోనిటరింగ్ రాష్ట్ర పరిశీలకులు సాయికిశోర్, పీఎమ్ఆర్‌సీ అధికారి కొవ్వాసి శిరమయ్యలు, డీడీ శ్రీవిద్య, సీఎంఓ శ్రీనివాసరావు, జీసీడీఓ బి.రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రజకులకు ఉచిత విద్యుత్ అమలు చేయాలి

ఏలూరు (టూటౌన్): రజకుల వృత్తి నిర్వాహణకు సంబంధించి ఉచిత విద్యుత్ తదితర అంశాలతో ప్రభుత్వం జీఓలు విడుదల చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అమలు కావడంలేదని రజక జన సంఘ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిలకలపల్లి కట్లయ్య అన్నారు. స్థానిక ఏటిగట్టులోని జిల్లా రజక జనసంఘ కార్యలయంలో రజక సంఘ నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్లయ్య మాట్లాడుతూ జీఓ 75ను అనుసరించి రజకుల వృత్తి చెరువుల మోటార్లకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని 909 గ్రామాల్లో కొన్ని చోట్ల మాత్రమే గ్రామ పంచాయతీలు మంచినీటి కనెక్షన్ ద్వారా చెరువులకు నీరు అందిస్తున్నారని చెప్పారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో సుమారు 75 కుటుంబాల రజకులు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి ఉచిత విద్యుత్ వర్తింపజేయాలని కోరారు. అనంతరం రజక జన సంఘ చేబ్రోలు గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చీపురుపల్లి అప్పారావు, ఉపాధ్యక్షుడిగా మాన్రాజు రమణ, సెక్రటరీగా యండమూరి శ్రీనివాసులు, కోశాధికారిగా ఉద్దాల శ్రీనివాసు, మరో ముగ్గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రజక నేతలు వట్లూరు మురళి, వి.శ్రీనివాస్, కడెల్లి సుబ్బయ్య, లక్ష్మీ ప్రసన్న, ఎలమంచిలి నాగశేషు, తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రోడ్డులో నోటీసులు జారీ



షాపు యజమానులకు నోటీసులు జారీ చేస్తున్న అధికారులు

కొయ్యలగూడెం: గణేష్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టేందుకు ఆర్‌అండ్‌బీ శాఖ నోటీసులు జారీ చేసిందని పరింపూడి పంచాయతీ గ్రామ కార్యదర్శి కె.సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం నోటీసులను పోలవరం రోడ్డులో ఉన్న దుకాణదారులకు జారీ చేశారు. గతంలో కొందరికి నోటీసులు జారీ చేయగా, మిగిలిన షాపుల యజమానులకు రెండు రోజుల్లో నోటీసులు అందజేస్తామని చెప్పారు. డీఈ ఆదేశాల మేరకు ఇరువైపులా డ్రెయినేజీ మొదలుకొని సుమారు 20 అడుగుల మేర విస్తరణ చేపట్టేందుకు ఇప్పటికే మార్కింగ్ చేశామన్నారు. జూలై మొదటి వారంలో విస్తరణ పనులు చేపడతామని డీఈ పేర్కొన్నారు.

గెలుపు ఎవరిదో?

పోలవరం రోడ్డు విస్తరణ అంశం కొయ్యలగూడెం మండలంతో సహా బుట్టాయిగూడెం, పోలవరం మండలాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండు ఏజెన్సీ మండలాలకు ప్రధానమైన మార్గం ఇదే కావడమే ఇందుకు కారణం. అయితే రోడ్డు విస్తరణను ఏదిఏమైనా చేసి తీరుతాం అని అధికారులు పేర్కొంటుండగా, డ్రెయినేజీ ఆక్రమణల వరకు మాత్రమే తొలగించి మమ అనిపించేటట్లు రాజకీయ మంత్రాంగం పావులు కదుపుతోంది. తీవ్ర ఉత్కంఠత రేపుతున్న పోలవరం రోడ్డు విషయంలో గెలుపు ఎవరిదో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

దివ్యాంగులకు చేయూత ఇవ్వాలి

ఏలూరు (టూటౌన్): దివ్యాంగులకు సమాజంలో ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి రామ్ కుమార్ పిలుపు నిచ్చారు. స్థానిక దొండపాడులోని పరివర్తన్ బధిరుల పాఠశాల, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం సంయుక్తంగా శుక్రవారం హెలెన్ కెల్లర్ డే (జూన్ 27)ని ఘనంగా నిర్వహించాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఏడీ రామ్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి అందరూ కలిసి రావాలన్నారు. హెలెన్ కెల్లర్ జీవితం, ఆమె సాధించిన విజయాలు, దివ్యాంగుల హక్కుల కోసం ఆమె చేసిన కృషిని వివరించారు. పరివర్తన్ బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల దివ్యాంగ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని స్వావలంబన దిశగా ప్రోత్సహిస్తోందని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, డీడీఆర్‌సీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుంకుళ్లమ్మ ఆలయం వద్ద పారిశుధ్యం అధ్వానం



ఆలయం వద్ద డ్రెయినేజీలో కదలని మురుగు



ఆలయం ముందు పేరుకున్న బురద, నాచు



లీకేజీ కారణంగా వృథాగా పోతున్న బోరు నీరు

ద్వారకాతిరుమల: శ్రీవారి ఉపాలయమై, క్షేత్ర దేవతగా విరాజిల్లుతోన్న కుంకుళ్లమ్మ ఆలయం వద్ద పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఆలయం బయట డ్రెయినేజీ మురుగుతో దుర్వాసన వెదజల్లుతోంది. భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట బురద, నాచు పేరుకుపోయింది. భక్తులు ఆ వైపు అడుగు పెట్టేందుకు వీలు లేకుండా పోయింది. డ్రెయినేజీ ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోతున్నాయి. బోరు వద్ద లీకేజీ కారణంగా మంచి నీరు వృథాగా పోవడంతో పాటు, ఆ ప్రాంతంలో నాచుపట్టి కాళ్ల కడుక్కునేందుకు వెళ్లే భక్తులు జారిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆలయం వద్ద పారిశుధ్యాన్ని మెరుగు పరచడంతో పాటు, నీటి వృథాను అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.

హామీలను నెరవేర్చాలి

కామవరపుకోట: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రాయంకుల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి నేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. కూటమి నాయకులు చేసిన మోసాన్ని ఎండగట్టాలని ప్రజలను కోరారు. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు త్వరలో ఇంటింటికి వంచన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ కేసుల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యులు గుర్రాల రవికుమార్, టౌన్ కన్వీనర్ నానాది సాగర్, కొమ్మిన నరేష్, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ పాల్గొన్నారు.